క్లుప్తంగా

ఆర్థిక సాయం

ఏటూరునాగారం: మండల కేంద్రానికి చెందిన పానెం సమ్మక్క అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు శనివారం పరామర్శించి రూ.5000ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండీ అయూబ్ ఖాన్, గుడ్ల దేవేందర్, ముక్కెర లాలాయ్య, ఎర్రబెల్లి మనోజ్ కుమార్, ఎండీ గౌస్ పాషా, వీసం నర్సయ్య, కర్ల అరుణ, తరుణ్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ గంట రాంనారాయణగౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాత్రి పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు కాళేశ్వరం మాజీ ఉపసర్పంచ్ సుల్తాన్, కమటం రాజయ్య, కంకణాల బాపు, వెన్నపు రెడ్డి రంజిత్‌రెడ్డి పార్టీలో చేరారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ సత్తమ్మ, కామిడి శ్రీనివాసరెడ్డి, శకీల్, రాజబాపు, పవన్ శర్మ, నగేష్, రాజశేఖర్ ఉన్నారు.

పరామర్శ

మహాముత్తారం: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు కీర్తిబాయి కుటుంబ సభ్యులను శనివారం ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు ఇనుగొండ వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు పక్కల సడువలి, జెడ్పీటీసీ శారద, వైస్ ఎంపీపీ ఉమాదేవేందర్‌రెడ్డి, బోర్లగూడెం మాజీ ఎంపీటీసీ వావిల్ల పాపయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లాకార్యదర్శి తూటి భాస్కర్, నాయకులు సుగుణాకర్, రెడ్డిపల్లి రవి, సాంబశివరెడ్డి తదితరులు ఉన్నారు.

వ్యక్తి మృతదేహం లభ్యం

ములుగు రూరల్: ములుగు మండలంలోని బంజరుపల్లి శివారులో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమయింది. ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బంజరుపల్లి శివారులో చింతిరెడ్డి గణేష్‌రెడ్డి వ్యవసాయ బావిలో మృతదేహం ఉందన్న విషయాన్ని జంగాపల్లి క్రాస్‌రోడ్‌కు చెందిన ముసినపల్లి రఘుగౌడ్ పంచాయతీ కార్యదర్శి బత్తుల రాజేశేఖర్‌కు తెలుపగా ఆయన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మృతుడు సుమారు 45 సంవత్సరాల వయస్సు కలిగి తెల్లని షర్ట్, బ్లూ కలర్ గళ్ల లుంగీ ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతుడు గత వారం క్రితం మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అంచనా వేశారు.

రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలు



ఏటూరునాగారం: రోడ్డు ప్రమాదంలో యువతికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని చెన్నబోయినపల్లి గ్రామ సమీపంలో శనివారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లందు గ్రామానికి చెందిన నిఖిత తన కుటుంబ సభ్యులతో కలిసి ద్విచక్ర వాహనంపై గోవిందరావుపేట గ్రామంలో ఫంక్షన్‌కు హాజరై తిరిగి ఇంటికి వెళ్తుంది. ఈ క్రమంలో చెన్నబోయినపల్లి గ్రామ సమీపంలో ఏటూరునాగారం వైపునకు వెళ్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో నిఖితకు కాలు విరిగింది. గమనించిన గ్రామస్తులు 108కు సమాచారం ఇవ్వటంతో ములుగు ఏరియా వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

సౌకర్యాలు కల్పించాలి



నర్సంపేట: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పోలింగ్ బూత్‌ల్లో సౌకర్యాలు కల్పించాలని స్వచ్ఛంద సంస్థల సమాఖ్య అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్ కోరారు. పట్టణంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమవారం ఓటింగ్‌లో పాల్గొనే ప్రతి ఒక్క ఓటరుకు మంచినీరు, టెంట్లు, వైద్య సదుపాయం, వడదెబ్బ తాకకుండా తగు రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల సమాఖ్య ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రాజశేఖర్, కార్యదర్శి బెజ్జంకి ప్రభాకర్, ఈగ సత్యనారాయణ, కన్స్యూమర్ ఫోరం ప్రతినిధి నగెల్లి సారంగం, సభ్యుడు ఎలికట్టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

బలరాంనాయక్ గెలుపు ఖాయం



వెంకటాపురం(ఎం): బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంగపేట: ప్రచారం చేస్తున్న నాయకులు



గోవిందరావుపేట: ప్రచారం నిర్వహిస్తున్న క్రాంతి



ములుగు రూరల్: బైక్ ర్యాలీలో నాయకులు



ములుగు: బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ములుగు: మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ గెలుపు ఖాయమని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ అన్నారు. శనివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో బైక్‌ర్యాలీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవిచందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా బలరాంనాయక్ చేసిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షకీల్‌పాషా, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల భరత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి జక్కుల రేవంత్‌యాదవ్, టౌన్ ఉపాధ్యక్షుడు ఎల్లావుల అశోక్, పొడాల ఓంప్రకాష్, యాసం రవికుమార్, గంధె శ్రీను, అభినవ్‌చారి, ఓడ రాజు, లావుడ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురం(ఎం): బలరాం నాయక్‌ను గెలిపించాలని శనివారం మండల కేంద్ర పరిధి గ్రామాల్లో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి అయిలయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు బైక్ ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 ద్విచక్రవాహనాలతో ర్యాలీ నిర్వహించి ప్రచారం చేశారు. అనంతరం మండల కేంద్రానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ జంగిలి సంపత్, బీఆర్ఎస్ నాయకులు అల్లెపు రవి, తోట స్వామి, కూన సాంబయ్య, ఆకుల మొగిలి, జంగిలి సతీష్, మల్లయ్య ఆధ్వర్యంలో సుమారు 100 మంది బీఆర్ఎస్‌కు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. అదేవిధంగా మండలంలోని లక్ష్మీదేవిపేటకు చెందిన మాజీ ఎంపీటీసీ పత్రి లక్ష్మి దశరథం, నాయకులు బండ్ల రాజయ్య, చిర్ర వీరస్వామి, చెవుల గట్టయ్యతో పాటు 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నోజు సుర్యనారాయణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎస్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, కాంగ్రెస్ నాయకులు చెన్నోజు శ్రీనివాస్, జంగిలి రవి, కూరెళ్ల రామాచారి, అల్లాడి రాజేశ్వర్‌రావు, రెడ్డి గణపతి, చీకూర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, పార్లమెంటు ఎన్నికల మండల ఇన్‌చార్జ్ పూజారి సురేందర్ ఆధ్వర్యంలో దోమెడ, నరేందర్‌రావుపేట, నర్సింహాసాగర్‌లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పాలనతోనే దేశంలోని అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం జరుగుతుందని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను వివరించారు. పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి, ముత్తినేని ఆదినారాయణ, కారుపోతుల నర్సయ్యగౌడ్, తూడి భగవాన్‌రెడ్డి, చాద మల్లయ్య, గాదె శ్రావణ్‌కుమార్, అన్నాల వెంకన్న, గంగినేని శేషగిరి, పెద్ది నర్సింహారావు, కోడెల నరేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండలంలోని కర్లపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి కార్యకర్తలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతి మాట్లాడుతూ.. యువత భవిష్యత్‌ను బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు నిర్వీర్యం చేశాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా చేశాయని అన్నారు. యువత తలుచుకుంటే కానిది ఏమి లేదని, రాహుల్ గాంధీ ప్రధాని అవడమే లక్ష్యంగా, పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థిని గెలిపించాలి

ములుగు రూరల్: ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ మాహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని సీపీఎం నాయకుడు గుండబోయిన రవిగౌడ్ అన్నారు. ఈ మేరకు శనివారం మండలంలోని ఏజెన్సీ గ్రామాలు పంచోత్కులపల్లి, రాయినిగూడెం, సర్వాపూర్, అంకన్నగూడెం, జగ్గన్నగూడెం గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ సామాన్య ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చే విధంగా కూటమి కార్యకర్తలు, నాయకులు పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రావు, భిక్షపతి, రవీందర్‌రావు, నవీన సమ్మిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ



ర్యాలీ చేస్తున్న నాయకులు

ములుగు: బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సీతారాంనాయక్ విజయాన్ని కాంక్షిస్తు మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ మరోసారి ప్రధాన మంత్రి కావాలని దేశ వ్యాప్తంగా కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారోత్తం రెడ్డి, కొత్త సురేందర్, నగరపు రమేష్, శీమంతుల రవీంద్రచారి, బిక్షపతి, ఏనుగు రవీందర్‌రెడ్డి, సాంబిరెడ్డి తదితరులు ఉన్నారు.

‘బీజేపీతోనే అభివృద్ధి’

రేగొండ: బీజేపీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి అన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను గెలిపించాలని శనివారం మండలకేంద్రంలో ఉపాధి హామీ కూలీలను కోరారు. రాబోయే కాలంలో దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలంటే కేంద్రంలో నరేంద్రమోదీ పాలన ఉండాలన్నారు. అనంతరం రేగొండ, కొత్తపల్లిగోరి మండలాలలో ఆ పార్టీ మండలాల అధ్యక్షులు తిరుపతిరెడ్డి, రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

చిట్యాల: పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపించాలని కోరుతూ మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాల్లో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ యాభై సంవత్సరాల పాటు ఈ దేశాన్ని పాలించి ఏమి చేయలేదని విమర్శించారు. ప్రపంచం మొత్తం మోదీ వైపు చూస్తుందని అన్నారు.

మద్యం షాపులు సీజ్



ఏటూరునాగారం: మద్యం షాపు సీజ్ చేస్తున్న ఎక్సైజ్ అధికారులు



గోవిందరావుపేటలో..

ఏటూరునాగారం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఏటూరునాగారం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వెంకటాపురం, వాజేడు మండలాల్లోని 9మద్యం షాపులను శనివారం ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రామకృష్ణ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం 4గంటలకు మద్యం షాపులను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ షాపులు ఓటింగ్ పూర్తయ్యే వరకు మూసే ఉంటాయని తెలిపారు. ఎవరైనా అక్రమ మద్యం కలిగి ఉండి అమ్మినా, ఓటర్లకు పంచినా ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎక్సైజ్ సిబ్బంది సతీష్, తిరుపతి, నాగరాజు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని నాలుగు వైన్ షాపులను శనివారం సాయంత్రం 6 గంటలకు ఎక్సైజ్ శాఖ అధికారులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్, ఎస్సై లింగయ్య గౌడ్ మాట్లాడుతూ.. ఈ నెల 13 సాయంత్రం వరకు మండల వ్యాప్తంగా వైన్ షాపులు మూసి ఉంటాయని పోలింగ్ ముగిసిన తర్వాత తిరిగి ఓపెన్ అవుతాయని అన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా 48 గంటల పాటు మద్యం షాపులు సీజ్ చేశామని అన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ఎక్సైజ్ శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టిందని తెలిపారు. మద్యం సరఫరా చేసిన, ఈసీ ఆదేశాలను ఎవరైనా అతిక్రమించిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కాళేశ్వరం: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు, ఘర్షణలు జరుగకుండా ముందస్తుగా ఎక్సైజ్, పోలీసు శాఖ చర్యలు చేపట్టారు. కాళేశ్వరంలోని రెండు మద్యం దుకాణాలను శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఎక్సైజ్ పోలీసులు మూసివేసి సీల్ వేశారు.

‘గ్యారంటీ’లను గాలికి వదిలిన కాంగ్రెస్



ములుగు: మాట్లాడుతున్న కాకులమర్రి లక్ష్మణరావు



వెంకటాపురం(కె): ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ములుగు: కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను గాలికి వదిలేసిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తలు, బూత్ లెవెల్ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు పాలెపు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, జిల్లా సీనియర్ నాయకుడు పోరిక గోవింద్ నాయక్, భూక్యా జంపన్న, మహేష్ తదితరులు ఉన్నారు.

వెంకటాపురం(కె): మండల పరిధిలోని రాచపల్లి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతూ ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రాచపల్లి గ్రామ సమీపంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. నాయకులు దర్రా దామోధర్, పూనెం శ్రీదేవి, సోర్లం సమ్మయ్య, జాగర శాంత మూర్తి , జక్కుల సమ్మయ్య, సత్యేంద్ర, మల్లయ్య, నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకోవాలి



ప్రచారం నిర్వహిస్తున్న ముఖేష్

గోవిందరావుపేట: భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, రాజ్యాంగాన్ని కాపాడేది బహుజన సమాజ్ పార్టీ అని ఆ పార్టీ ములుగు జిల్లా ఇన్‌చార్జ్ పసులాది ముఖేష్ అన్నారు. మండలంలోని పలు గ్రామల్లో శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహబూబాబాద్ పార్లమెంట్ ఓటర్లు బీఎస్పీ పార్టీ అభ్యర్థి కోనేటి సుజాత ఏనుగు గుర్తుకు ఓటు వేసి రాజ్యాంగాన్ని కాపాడాలన్నారు. లేదంటే దేశానికి రక్షణ కవచమైన రాజ్యాంగాన్ని మార్చాలని కేంద్రంలో బీజేపీ చూస్తుందని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా రాజ్యాంగం మారుస్తామని అన్న విషయాన్ని గమనించాలన్నారు. ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా బహుజనులను మభ్య పెడుతుందని ఓటర్లు అందరూ గమనించి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి కోనేటి సుజాత ఏనుగు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చందా లింగయ్యను గెలిపించండి



మాట్లాడుతున్న ఉపేందర్

మంగపేట: ఆదివాసీ సంఘాల మద్దతుతో మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి ఎంపీగా పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి చందా లింగయ్యను కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ పిలుపునిచ్చారు. మండలంలోని తొండ్యాలలక్ష్మీపురంలో ఎంపీ అభ్యర్థి లింగయ్య శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఉపేందర్ పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆదివాసీ సమాజానికి అనుభవం కలిగిన లీడర్ అవసరమని, చట్టాలు, హక్కులపై సంపూర్ణ అవగాహన కలిగిన లింగయ్యను ఎంపీగా గెలిపించడం ద్వారా పార్లమెంట్‌లో మన గొంతును వినిపించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కబ్బాక శ్రావణ్‌కుమార్, టీడబ్ల్యూటీయూ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పాదెం కృష్ణప్రసాద్, గిరిజనాభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు వజ్జ నర్సింహారావు, తుండుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి చింత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను విజయవంతం చేయాలి

కాటారం: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని పోలీసులు, కేంద్ర బలగాలు, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పోలింగ్ సమయంలో అప్రమత్తంగా ఉండి విజయవంతం చేయాలని జిల్లా కిరణ్‌ఖరే సూచించారు. కాటారం మండల కేంద్రంలోని బీఎల్ఎం గార్డెన్స్‌లో శనివారం ఎన్నికల బందోబస్తుకు వచ్చిన కేంద్ర బలగాల సిబ్బందితో ఎస్పీ సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతల పరిరక్షణ, పోలింగ్ ప్రశాంతంగా కొనసాగేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అనునిత్యం గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. ఓటింగ్ మొదలు కౌంటింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలించేంత వరకు పోలీసులు పకడ్బందీగా ప్రణాళికతో వ్యవహరించాలని పేర్కొన్నారు. ఓటర్లతో మర్యాదగా వ్యవహరించాలని తెలిపారు. పోలింగ్ ముందు రోజు, పోలీంగ్ రోజు విధి నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి తగు సూచనలు చేశారు. కాటారం సబ్‌డివిజన్ పరిధిలో 305 సివిల్, ఫారెస్ట్ సిబ్బంది 11 సెక్షన్‌లలో విధులు నిర్వర్తించనున్నట్లు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. 130 పోలింగ్ స్టేషన్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు రామ్మోహన్‌రెడ్డి, నారాయణ, సీఐలు నాగార్జున రావు, రాజేశ్వరరావు, ఎస్సైలు అభినవ్, నరేశ్, మహేందర్, పవన్, భవానిసింగ్ , పోలీసులు, సీఆర్పీఎఫ్, అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్‌ఖరే

ముగిసిన ఎన్నికల ప్రచారం

కాటారం: నెల రోజులుగా కొనసాగుతున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రంతో తెరపడింది. ఎన్నికల నోటిఫికేషన్ తరువాయి గ్రామాల్లో ప్రారంభమైన ఎన్నికల జోరు ప్రచారం ముగియడంతో తుది ఘట్టానికి చేరుకొంది. అభ్యర్థులు వారి పార్టీల శ్రేణులతో కలిసి గ్రామాలను కలియ తిరుగుతూ ఓటు అభ్యర్థిస్తూ పలు రకాలుగా ప్రచారం కొనసాగించారు. సభలు, రోడ్ షోల ద్వారా ప్రచారం విస్తృతం చేశారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు శనివారం సాయంత్రం నుంచి ఎంపీ అభ్యర్థులు తమ ప్రచారాలకు బ్రేక్ వేశారు. కొన్ని రోజులుగా గల్లీగల్లీ తిరిగి సందడి చేసిన ప్రచార రథాలు మూగబోయి ఓ మూలకు చేరుకున్నాయి. సౌండ్ బాక్స్‌లు, మైక్‌లు సైలెన్స్ అయిపోయాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి పలు పార్టీల నాయకులు సిక్రెట్‌గా వాడ వాడన తిరుగుతుండటంతో మరొరకమైన సందడి నెలకొంది. ప్రచార రథాల శబ్దం తగ్గిపోయి బైక్‌ల శబ్దం మొదలైందని పలువురు అభిప్రాయపడుతున్నారు. మద్యం దుకాణాలను సాయంత్రం ఎక్సైజ్ అధికారులు మూసివేయించి సీజ్ చేశారు. 48 గంటల పాటు మద్యం దుకాణాలు బంద్ పాటించాలని సీఐ నరేందర్ తెలిపారు. కాగా ఎన్నికలకు కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉండటంతో ఈసీ ఆదేశాల మేరకు పోలీసులు 144 సెక్షన్ అమల్లోకి తీసుకొచ్చారు. పోలీస్ బలగాలు రంగంలోకి దిగి గుంపులు గుంపులుగా జనసమూహం లేకుండా చర్యలు చేపట్టారు.

ఉచ్చులో పడి పాడిగేదెల మృత్యువాత

వాజేడు : అడవి జంతువుల వేటకోసం అమర్చిన ఉచ్చులో పడి ఐదు పాడి గేదెలు, ఒక కుక్క మృతి చెందగా మరో గేదె చావు బతుకుల్లో ఉంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వాజేడు గ్రామానికి చెందిన కేశబోయిన దుర్గవి మూడు గేదెలు, కేశబోయిన దుర్గయ్య ఒక గేదె మృతి చెందగా మరో గేదె మృత్యువుతో పోరాడుతోంది. మారిబోయిన కృష్ణకు చెందిన గేదె మృతి చెందింది. కాగా గేదెల వెంట వెళ్లిన కుక్క సైతం ఉచ్చుల్లో చిక్కుకుని ప్రాణాలు విడిచింది. ఐదు రోజుల క్రితం ఇంటినుంచి అడవిలో మేతకు వెళ్లిన గేదెలు తిరిగి రాక పోవడంతో బాధితులు గాలింపు చేపట్టారు. అయినప్పటికీ వాటి జాడ తెలియరాలేదు. అయితే మండల పరిధిలోని మండపాకకు సమీపంలోని చెరువు వద్ద వేటగాళ్లు అడవి జంతువుల కోసం ఉచ్చులు అమర్చారు. అటుగా వెళ్లిన గేదెలు అందులో చిక్కుకుని మృత్యువాత పడ్డాయి. చనిపోయి ఉన్న గేదెలు కనిపించడంతో బాధితులు లబోదిబోమని విలపించారు. మృతి చెందిన గేదెల విలువ సుమారుగా రూ.5 లక్షల వరకు ఉంటుందని రైతులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.



ఉచ్చులో చిక్కుకుని చనిపోయిన గేదె

గుడిసెవాసులకు పట్టాలిస్తాం..

భూపాలపల్లి రూరల్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యకు ఓటేసి గెలిపిస్తే సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో వేసిన గుడిసె వాసులకు తప్పక ఇళ్ల పట్టాలిస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో భాగంగా పట్టణంలోని స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో ఎమ్మెల్యే ప్రసంగించారు. పదేళ్ల మోదీ పాలనలో ధరలు పెంచి పేద, మధ్య తరగతి ప్రజలను ఇబ్బంది పెట్టినట్లు గుర్తుచేశారు. దేవుడి పేరుతో మతాల మధ్య చిచ్చు పెడుతూ, పబ్బం గ డిపే బీజేపీకి ఈ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. 100 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లా అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, సీపీఈఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పార్టీ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జ్ కత్తి వెంకటస్వామి ఉన్నారు.